కరువును పారదోలిన కాళేశ్వరం

- సిరుల పంటలతో సస్యశ్యామలమైన తుంగుతుర్తి
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి.. మరోసారి ఆశీర్వదించండి
- ఎన్నికల హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్

నాగారంలో ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నాగారం, నవంబర్ 6 : తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ హయాంలో నీళ్లు లేక పంట పొలాలు బీడు భూములుగా మారాయని.. నేడు బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం నీళ్లు తెచ్చి పచ్చని మాగానంలా మార్చామని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం నాగారం మండలంలోని పసునూరు, పస్తాల, లక్ష్మాపురం, శాంతినగర్, నాగారం, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, ఈటూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014కు ముందు నియోజకవర్గంలో ఏ పండుగ చేయాలన్నా ప్రజలు భయపడే వారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. కాళేశ్వరం జలాలతో నియోజకవర్గ రైతులకు కాళ్లను కడిగామన్నారు. తెల్లరేషన్ కార్డు దారులకు కేసీఆర్ బీమా, రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, గృహలక్ష్మి, బీసీ బంధు దశల వారీగా అందజేయనున్నట్లు తెలిపారు. తిరిగి అధికారంలోకి వస్తే నియోజకవర్గంలో 15వేల కుటుంబాలకు దళిత బంధు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. తాగునీటికి ప్రతి గ్రామంలో గోస పడేవారని, మిషన్ భగీరథతో ఆ కష్టం తీరిందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో 49,399 ఆసరా పింఛన్లు, 11వేల మందికి కల్యాణలక్ష్మి, 8,745 కేసీఆర్ కిట్లు, 2,700 కుటుంబాలకు దళిత బంధు, బీఆర్ఎస మ్యానిపెస్టోలోని సంక్షేమ పథకాలను వివరించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్ రామలక్ష్మణులని, నాగారాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేసుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మరోమారు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణీవెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, జిల్లా సభ్యులు పొదిల రమేశ్, నాయకులు ఎర్ర యాదగిరి, కడియం పరమేశ్వర్, ఈదుల కిరణ్‌కుమార్, దోమల బాలమల్లు, చిల్లర చంద్రమౌళి, సోమయ్య, అంజయ్య, వెంకన్న, శ్రీనివాస్, యాదగిరి, మహేందర్, అంజయ్య, అశోక్, లింగమల్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ శ్రేనులు పాల్గొన్నారు.

పస్తాలలో ప్రచారానికి హాజరైన జనం

బీఆర్ఎస్‌లో చేరికలు

మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యుడు షేక్ షైన్‌బీతో పాటు 20మంది ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షేక్ సయ్యద్, జానీమియా, బుడ్డా, సైదులు, లింగయ్య, బడేసాబ్, జాను, రాములు, జానయ్య, రమేశ్, యాకయ్య ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, నాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : వెంపటిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి అభివృద్ధి ఘనత ఎమ్మెల్యే కిశోర్‌దే

- డీసీసీబీ డైరెక్టర్ సైదులు

తుంగతుర్తి, నవంబర్ 6 : తుంగతుర్తి నియోజకవర్గ ఘనత ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌కు దక్కుతుందని డీసీసీబీ డైరెక్టర్ సైదులు అన్నారు. మండలంలోని వెంపటి, తుంగతుర్తి, వెలుగుపల్లి, అన్నారం గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచ్ అబ్బగాని పద్మాసత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు దొంగరి శ్రీను, వెంకట్‌రెడ్డి, మట్టిపల్లి వెంకట్, తునికి సాయిలు, మహిళా మండలి కమిటీ అధ్యక్షురాలు తునికి లక్ష్మి, సొసైటీ డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, ఉప సర్పంచ్ బాషబోయిన వెంకన్న, మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, బీఆర్ఎస్‌వీ మండల నాయకులు రచ్చ నవీన్, గ్రామ ప్రధాన కార్యదర్శి జెక్కి సతీశ్, జాజుగల్ల అంబేద్కర్, పరుశరాములు, శ్రీను, భిక్షం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచార జోరు..

మద్దిరాల, నవంబర్ 6 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వడ్డాణం మధుసూదన్, ఉపసర్పంచ్ మల్యాల నర్సయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల నాయకులు బీఎస్ ముదిరాజ్, మల్యాల రామ్మూర్తి, చామకూరి మల్లయ్య, మల్యాల ఉప్పలయ్య, మల్లయ్య ఉన్నారు.

మద్దిరాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మధుసూదన్, ఉప సర్పంచ్ నర్సయ్య

నూతనకల్ : మండలంలోని మాచనపల్లిలో సర్పంచ్ కుందెన అమ్మక్కాభద్రాచలం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఏర్పుల లింగయ్య, బోర మల్లయ్య, సత్తయ్య, యాకూబ్‌చారి, అయోధ్య, జాను, రమేశ్, రాజేశ్, ఎర్రయ్య, రవీందర్, శ్రీనివాస్, రవి, సురేశ్ ఉన్నారు

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బొడ్డుపల్లి కల్యాణ్‌చక్రవర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు తీపిరెడ్డి మేఘారెడ్డి, కొణతం యాకూబ్‌రెడ్డి, రైతు బంధు సమితీ జిల్లా కమిటీ సభ్యులు జంగ శ్రీను, దబ్బెటి శైలజ, సోంమల్లు పాల్గొన్నారు.

నూతనకల్ : మాచనపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరులో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాలి

- ఎస్పీ రాహుల్ హెగ్డే

నాగారం పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

నాగారం, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై నిఘా ఉంచాలని ఎస్పీ రాహుల్ హెగ్డే పోలీస్ సిబ్బందికి సూచించారు. సోమవారం నాగారం పోలీస్‌స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గత ఎన్నికల్లో నేర చరిత్ర కలిగిన వ్యక్తులను బైండోవర్ చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్త వహించాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట డీఎస్పీ నాగభూషణం, సీఐ శివశంకర్, ఎస్ఐలు సైదులు, అంజిరెడ్డి ఉన్నారు.

మూడోరోజు ఒక నామినేషన్

తుంగతుర్తి, నవంబర్ 6 : తుంగతుర్తి మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇటుకాల చిరంజీవి నామినేషన్ వేసినట్లు రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మోత్కూరులో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న పోలీసులు

మోత్కూరులో ఫ్లాగ్ మార్చ్

మోత్కూరు, నవంబర్ 6 : మోత్కూరులో పోలీస్, కేంద్ర బలగాలు సోమవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసీపీ మొగిలయ్య మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని, సమస్యలు ఎదురైతూ 1950 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో రామన్నపేట సీఐ మోతీరాం, మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం) ఎస్ఐలు ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, ఏఎస్ఐ ప్రభాకర్ రాయుడు పాల్గొన్నారు.